# జీవితాల్లో వెలుగులు నింపే భోగి



2లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 14 | జనవరి | 2025 ◆ పేజీలు : 5



# సకల సంతోషాల... మకర సంక్రాంతి

సంక్రాంతి పండుగతో పల్లెటూళ్లు కళకళలాడుతాయి

పండుగ భోగి మంటలతో ప్రారంభం

జోరుగా కోడి పందేలు.. పతంగుల పండుగ..సరదాల సంక్రాంతి

2లో..

మకర సంక్రాంతి పండుగను తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో పొంగల్ పేరిట జరుపుకుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో మరీ ముఖ్యంగా కోనసీమలో సంక్రాంతి వస్తుందంటే చాలు రంగు రంగుల ముగ్గులు, వాటి మధ్యలో గొబ్బిళ్లు, కోడి పందేలు, కొత్త అల్లుళ్లు, పిండి వంటలతో ప్రతి ఒక్కరి ఇల్లు పండుగ శోభతో వెలిగిపోతుంది.

◆ అశ్వాపురం, ప్రజాజ్యోతి

## కోడిపందేల శిబిరంపై దాడి

ఎనిమిది మంది అరెస్ట్, 16 మోటార్ సైకిల్స్, 8 ఫోన్లు, 18 కోడి పుంజులు స్వాధీనం



*టేకులపల్లి, జనవరి 13, ప్రజాజ్యోతి:* బోడు పోలీస్ స్టేషన్ పరిధిలో మోట్లగూడెం గ్రామ శివారులోనీ సోమవారం కోడి పందేల శిబిరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. బోడు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయమైన సమాచారం మేరకు కోడి పందేల

మిగతా 2లో...



రాహుల్ నోట 'భద్రాద్రి ప్రశస్తి'

-కవిత రూపంలో జిల్లా ఖ్యాతి వర్ణన

-ఏరు ఉత్సవాల్లో ఆకట్టుకున్న ఐఏఎస్ కవితా సంకలనం

2లో...

# ఐఏఎస్ @ కవి..!!

అపర విజ్ఞానవంతులే ఐఏఎస్ లు అవుతారన్నది అక్షర సత్యం. ఈ ఐఏఎస్ ఉన్నత ఆఫీసరే కాదు...స్వయంగా కవిగా కూడా మారారు. తెలుగులో ఎంచక్కా కవితలు సంధిస్తూ వీక్షితులను ఆకట్టుకుంటున్నారు. ఆయనే భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ యువ ఐఏఎస్ ఆఫీసర్ పి.ఓ బి. రాహుల్. భద్రాచలం ఐటీడీఏ పిఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఓవైపు గిరిజన ప్రగతికి పెద్దపీట వేస్తూ, మరోవైపు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ తనదైన శైలిలో ప్రత్యేక మార్క్ చూపిస్తున్నారు. ఈ ఐఏఎస్ ఆఫీసర్.

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

# సకల సంతోషాల... మకర సంక్రాంతి





**అశ్వాపురం, జనవరి 13(ప్రజా జ్యోతి):** అంతేకాదు ఈ సమయంలో రైతులకు పంట కూడా చేతికందుతుంది. ఇలా ఒకటి రెండు కాదు. అనేక విశేషాలున్న సంబురాల సంక్రాంతి పండుగతో పల్లెటూళ్లన్నీ కళకళలాడుతాయి. అంతేకాదండోయ్ హరిదాసు కీర్తనలు, గాలి పటాలు, బసవన్న చిందులు, భోగి మంటలతో సంక్రాంతి పండుగ ప్రారంభమవుతుంది. సూర్యుడు మకర రాశి లోకి ప్రవేశించే సమయంలో మకర సంక్రాంతి పండుగ ప్రారంభమవుతుంది. ఈ ఏడాది జనవరి 15వ తేదీన సోమవారం నాడు ఈ పండుగ వచ్చింది

### భోగి మంటలతో ప్రారంభం

హిందూ మత గ్రంథాల ప్రకారం, మకర సంక్రాంతి పండుగకు ఒకరోజు ముందుగా భోగి పండుగ వస్తుంది. ఈ సమయంలో సూర్యోదయం కంటే ముందే నిద్రలేచి, గజగజ వణికే చలిలో భోగి మంటలను వేయడం ద్వారా పండుగ సంబురం ప్రారంభమవుతుంది. ఇదే రోజున చిన్నారులకు భోగి పళ్లను పోస్తారు. పురాణాల ప్రకారం, భోగి పండుగ రోజునే బదీర వనంలో శ్రీహరిని పసిబాలుడిగా మార్చి దేవతలందరూ బదరీ పళ్లు(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలక్రమేణా రూపాంతరం చెంది భోగి పళ్లుగా మారాయి. చిన్నపిల్లలకు ఇలా పూలు, భోగి పళ్లు పోయడం వల్ల వారు ఆరోగ్యంగా ఉంటారని చాలా మంది నమ్ముతారు.

### సరదాల సంక్రాంతి

జ్యోతిష్యశాస్త్రం, తెలుగు పంచాంగం ప్రకారం, సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి సంచారం చేసిన సమయంలోనే మకర సంక్రాంతి పండుగ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 15వ తేదీన మకరసంక్రాంతి పండుగ వచ్చింది. ఈ పవిత్రమైన రోజునే సూర్యుడు దక్షిణాయానం పూర్తి చేసుకుని ఉత్తరాయణం పుణ్యకాలాన్ని ప్రారంభిస్తాడు. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేయాలి. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని నమ్ముతారు. కొత్తగా పెళ్లి చేసుకున్న వారు బొమ్మల నోము, సావిత్రి గౌరీ వ్రతం చేస్తారు. మరికొందరు మకర సంక్రాంతి రోజున తమ పూర్వీకుల ఆత్మ శాంతి కోసం తమ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేస్తారు.

### జోరుగా కోడి పందేలు.. పతంగుల పండుగ.

ఈ మూడు రోజుల పాటు కోడి పందేలు జోరుగా కొనసాగుతాయి. కేవలం కోడి పందేలు మాత్రమే కాదు ఎడ్ల పందేలు కూడా నిర్వహిస్తారు. వీటితో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఎడ్ల పందేలను నిర్వహిస్తారు. ఈ పందేలు తెలుగు సంప్రదాయాలకు ప్రతీకగా భావిస్తారు. అయితే ఈ పందేల్లో కోట్ల రూపాయల బెట్టింగులు సైతం యధేచ్ఛగా జరుగుతాయి. అంతేకాదు హైదరాబాదుతో పాటు కొన్ని ప్రాంతాల్లో గాలిపటాల పండుగ కూడా నిర్వహిస్తారు.. పురాణాల ప్రకారం, మకర సంక్రాంతి రోజునే భగీరథుడు తన తపస్సుతో ఆకాశంలో ఉండే గంగమ్మను భువిపైకి తీసుకొస్తాడు. ఈరోజున గంగానది భూమిపైకి వచ్చిందని నమ్ముతారు. కాబట్టి ఈ పవిత్రమైన రోజున గంగానదిలో లేదా ప్రవహించే నీటిలో స్నానం చేస్తే పుణ్యఫలాలు పొందుతారని నమ్ముతారు. తమ పూర్వీకులకు తర్పణం సమర్పించేందుకు భగీరథ మహర్షి గంగమ్మను భువిపైకి ఆహ్వానిస్తాడు. తన ప్రతిపాదనను అంగీకరించి మకరసంక్రాంతి పండుగ రోజున భువి పైకి వస్తుంది. అందుకే ఈరోజున మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు.

### కనుమ పండుగ..

మకర సంక్రాంతి పండుగ ముగిసిన మరుసటి రోజున కనుమ పండుగ. ఈరోజున తమ పశువులను అందంగా అలంకరించి, వాటికి ఇష్టమైన దాణా పెడతారు. నాలుగోరోజైన ముక్కనుమ నాడు మాంసాహారం తీసుకుంటారు. ఇలా నాలుగురోజుల పాటు పండుగ సంబురమంతా పల్లెటూళ్లలోనే కనిపిస్తుంది. పండుగ ముగిసిన తర్వాత అందరూ మళ్లీ పట్నం బాట పడతారు. సంవత్సరానికి సరిపడేంత సంతోషాన్ని తీసుకెళ్తారు. అందుకే సంక్రాంతిని సరదాలా సంక్రాంతిగా నమ్ముతారు.

# ఐఏఎస్ @ కవి..!!

**భద్రాచలం, జనవరి 13(ప్రజాజ్యోతి ):** గిరిబిడ్డల తెలుగు ప్రజ్ఞకు పదును పెడుతుండటంతో పాటు, గిరిజన ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజన మ్యూజియమును అందచందంగా తీర్చిదిద్దటంలో కీలక భూమిక పోషించారు. అంతేకాదు ఇటీవల భద్రాచలంలో జరిగిన ముక్కోటి ఏరు ఉత్సవాల సమయంలో 'భద్రాద్రి ప్రశస్తి' కవిత రూపంలో వివరించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. ఈ కవితలో జిల్లాకు సంబంధించిన అనేక ముఖ్యమైన వాటి గురించి గొప్పగా పేర్కొనడం జరిగింది. జిల్లాకు వాటితో ఉన్న పెనుబంధం గురించి అద్భుత వర్ణన చేయడం జరిగింది. తన తల్లిదండ్రులు స్వయంగా టీచర్లు కావటం, తన సహచరి కూడా బోధనావృత్తిలో ఉండటం, స్వయంగా పిఓ రాహుల్ కు కూడా తెలుగుపై ప్రత్యేక పట్టు ఉండటం గమనార్హం. భద్రాచలం ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్... అన్ని రంగాల్లో తనదైన శైలిలో ముద్ర వేస్తూ... గిరి ప్రగతికి పాటుపడుతున్నారు...

**ఇటీవల ఐటీడీఏ పీవో రచించిన భద్రాద్రి ప్రశస్థి కవిత**

నల్ల బంగారం సిరులు పురుడు పోసిన గడ్డలో (సింగరేణి బొగ్గు గనులు)
మాగాణపు మాణిక్యాల నిధుల కొనలో (సారవంతమైన పొలాలు)
అడవి తల్లి హరిణి కూనల బుడిబుడి అడుగులలో (జింక పిల్లలు)
కిన్నెరసాని ఏటి దీవుల ఆహ్లాద పడవ ప్రయాణాలలో
కనకగిరుల ప్రకృతి రమణీయతలు కాంచు కాలినడకల మార్గాలలో
పర్ణశాల యందు పరిడవిల్లు తున్న పారవశ్యపు పవిత్ర కుటీరలలో
అరుదైన అటవీ ఉత్పత్తులు అడుగడుగునా అందేటి అంగళ్ళతో (ఇప్ప, కరక్కాయ, అడవి తేనె)
భారజాల లోహ కాగితపు పరిశ్రమల వెలుగు జిలుగులతో (జెన్కో, ఐ టి సి, నవభారత్)
మట్టి గోడల వెదురు గుంజల తాటాకు తడికల నివాసాలతో
అత్యంత వినయం ఆభరణంగా, అసమాన ధైర్యమే ఆయుదంగా గల మా ఆదివాసీల అడ్డయైన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదారి ఏటి ఒడ్డున తెప్పోత్సవ ఏరు పండుగకు స్వాగతం,**

ఓ సీతారామ,
నీ దశదిన దశావతార సాక్షాత్కారాలు, మా భక్తకోటికి వరమాలికలై
నీ చెంత పుణ్య స్నానాలే, నానా పాపాలకు విముక్తి మార్గములై
నీ సన్నిధిలో నిలవడమే, మా జన్మజన్మల పుణ్యఫలములై
నీ యెడల విశ్వాసమే, కష్టాల కడలిలో మాకు దారి చూపే దిక్సూచియై
విధుల వెంట నీ వేగిరమైన నడక, మా ఇంటి ముంగిట మాకో ధన్యమైన వేడుక
త్రయంబక తనూజ ప్రవాహపు పదనిసలే, సహస్త్రనామ స్తోత్రములుగా
నీ హంస వాహన విహరింపే, మాకు ముల్లోక ప్రదర్శన భాగ్యంగా
నీ ఉత్తర ద్వార దర్శన మహాభాగ్యమే, మాకు దేవదేవతల ఆశీర్వచనంగా
ఓ దశరథ పుత్ర కోశలేంద్ర జానకి వల్లభ, పురుషోత్తమ, రఘునందన, రాఘవ, రామచంద్ర ప్రభూ,
నీ అంగరంగ వైభవమైన ముక్కోటి అధ్యయనోత్సవ శుభ ఘడియల వేళ, ఈ ఆబాల గోపాలాన్ని అనుగ్రహించవయ్యా !!!

## జీవితాల్లో వెలుగులు నింపే భోగి

**పాల్వంచ, జనవారి 13(ప్రజా జ్యోతి ):** పల్లె ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే పర్వదినం భోగి పండుగ అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, అత్యంత వైభవంగా నిర్వహించుకునే సంక్రాంతి పండుగ ముందు రోజు నిర్వహించే భోగి పండుగ సందర్భంగా సోమవారం తెల్లవారుఝామున పాత పాల్వంచ బస్ట్ స్టాండ్ వద్ద జరిగిన భోగి మంటల వేడుకల్లో కొత్వాల పాల్గొన్నారు, ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కష్టాలను దహించేవి భోగి మంటలు అన్నారు, సీతాకాలపు చల్లటి గాలులు చీల్చుతూ వెలిగించే భోగి మంటలు ప్రజల జీవితాల్లో సరికొత కాంతులు తీసుకురావాలని కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమంలో వంశి హోటల్ శ్రీనివాస్, గుమ్మడివెల్లి సత్యనారాయణ, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందేల శిబిరంపై దాడి

(మొదటి పేజీ తరువాయి...)

శిబిరంపై దాడి చేయగా ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి 54 వేల రూపాయలు, 18 కోడి పుంజులు, 16మోటార్ సైకిల్స్, 8ఫోన్లు వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేశామని బోడు ఎస్ ఐ పి. శ్రీకాంత్ తెలిపారు. వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని వారు తెలిపారు. పందాలకు పోయి మీ అందమైన జీవితాన్ని అప్పులపాలు చేసుకోవద్దని వారు తెలిపారు.

# అట్టహాసంగా ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ప్రజాజ్యోతి ఎమ్మెల్యే కోరం**

**రాగద్వేషాలకు అతీతంగా కథనాలు ప్రజాజ్యోతి కే సాధ్యం**

**వాస్తవాలను వెలికి తీసే పత్రిక ప్రజాజ్యోతి**



*టేకులపల్లి, జనవరి 13ప్రజాజ్యోతి:* టేకులపల్లి మండలం కేంద్రంగా సంచలన కథనాలతో ప్రజలకు సమగ్రసమాచారం అందిస్తున్న ప్రజాజ్యోతి 2025 క్యాలెండర్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య అట్టహాసంగా తన స్వగృహంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీకి నిలువుటద్దంగా ప్రజాజ్యోతి కథనాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. రాగద్వేషాలకు అతీతంగా ప్రజాజ్యోతి కథనాలు ఇస్తూ ప్రజలకు చేరువైందని పేర్కొన్నారు. మున్ముందు కూడా ప్రజల పక్షాన ప్రజాజ్యోతి నిలవాలని ఆయన అభిలాషించారు. ప్రజాజ్యోతి పత్రిక వాస్తవానికి దగ్గరగా వార్తలు ఇస్తూ అన్ని వర్గాల మన్ననలను పొందింది అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలే కీలకమని అన్నారు. సామాజిక అంశంతో చైతన్యం చేసే దిశగా ప్రజాజ్యోతి దినపత్రిక పయనిస్తుందని తెలిపారు. సమాజంలో పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో పత్రికలలో పని చేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఏ అధికారికైనా గాని, రాజకీయ నాయకులకైనా గాని భయపడకుండా నిర్భయంగా నీస్సంకోచంగా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్, ప్రజాజ్యోతి దినపత్రిక విలేఖరి జయంత్ కుమార్, సామినేని సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల, ఆటల పోటీలు



*బూర్గంపహాడ్, జనవరి 13 (ప్రజాజ్యోతి):* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక తాళ్లగొమ్మూరు గ్రామపంచాయతీ లో మాజీ సర్పంచ్ కోయల పుల్లారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు, కోకో, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అఖిలపక్ష నాయకులు తాతా మాధవి లత, గుమ్మడి కృష్ణవేణి, బెల్లంకొండ రామారావు బెల్లంకొండ వాసుదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలలో భాగంగా భోగి పండుగ రోజున పంచాయతీ లో నివసించే ప్రజలంతా కుల,మత చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా ఒకే చోట కలిసి ఆటల పోటీలలో పాల్గొనడం సంతోషకరమని అన్నారు. మకర సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో ఉండే మహిళలందరు కలిసి ఒకే చోటకు చేరుకొని రంగవల్లులు దిద్దుతూ పండగ వాతావరణం తీసుకురావడం శుభ సంతోషకరమని అన్నారు. మాజీ సర్పంచ్ కోయల పుల్లారావు ప్రతి ఒక్కరికి సుపరిచితుడని గతంలో తనకున్న పదవీ బాధ్యతలు క్రమంగా నిర్వహించాడని తెలిపారు. బహుమతుల సేకరణ చేసి ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహిస్తూ ఆహ్లాదకరమైన పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన పుల్లారావు వ్యక్తిత్వం గొప్పదని ప్రశంసించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సహకరించడం జరిగింది. మకర సంక్రాంతి యొక్క ప్రతిష్టను తెలుపుతూ గ్రామంలో ఉన్నటువంటి మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించాలని తేజావత్ రాము, అరుణ ఆలోచన గొప్పదని అన్నారు. ముగ్గుల పోటీల్లో మొదటి విజేతగా కె జోష్ణ, ద్వితీయ బహుమతి విజేతగా నీలిమా రెడ్డి, అక్షర కాగా మూడో బహుమతి విజేతలుగా కావ్యశ్రీ, శ్రీసాయి ప్రియ గా నిలిచారు. కుర్చీల ఆటలో కొంతల జోష్ణ, బొడ్డు మైత్రి గెలుపొందగా కబడ్డీ ఆటల్లో పిడుగు బద్రి టీం, జూనియర్ కబడ్డీ ఆటలో జె శ్రీనివాస్ టీమ్ గెలుపొందారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ప్రసాద్ రావు, బెల్లంకొండ వాసుదేవరావు, నారాయణ రెడ్డి, అప్పారావు, వీరభద్ర రావు, ముత్యాల శ్రీనివాస్, కొమరయ్య, అర్జున్ రావు, అనిల్, వడ్లమూడి కుమారి, వెంకట్రావు, బూరం ప్రసాద్, జానీ ఉమామహేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## 19న జరిగే మున్సిపల్ రాష్ట్ర మహాసభలకై తరలిరండి




*ఇల్లెందు, జనవరి 13ప్రజాజ్యోతి:* ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టియుసిఐ (అనుబంధ) సంఘం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభలు ఈ నెల 19న మహబూబాబాద్ లో జరుగుతున్నాయని మహా సభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం మస్టర్ అడ్డ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పిఆర్ సి కమిటీ నివేదిక ప్రకారం మున్సిపల్ కార్మికులకు రూ. 26వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ. 15,600 ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని, వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలో మున్సిపల్ కార్మికుల జీతాల మీద చర్చించి భవిష్యత్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు మున్సిపల్ కార్మికులు మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, నాయిని కృష్ణ, విక్రమ్, వెంకన్న, కుమార్, శ్రీధర్, భారతి, భూలక్ష్మి , ఉమా, మంగమ్మా, భాగ్యమ్మ, కృష్ణవేణి, రాజేశ్వరి, అనిల్, రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంగోత్రి న్యూట్రియన్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**పాల్గొన్న మహిళలు యువతులు**

*జూలూరుపాడు, జనవరి 13 (ప్రజా జ్యోతి):* మండల పరిధిలోని గంగారం తండా సంక్రాంతి సంబరాల్లో భాగంగా గంగోత్రి న్యూట్రింట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ ముగ్గుల పోటీలో గంగారం తండాకు చెందిన మహిళలతో పాటు యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలైన వారికి బహుమతులను ప్రధానం చేశారు. పోటీలో గెలిచిన మొదటి ముగ్గురుకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా చీరలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి విజేతగా మాలోత్ సుస్మిత ఎంపిక అయ్యారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ కూడా కన్సోలేషన్ బహుమతి అందించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ గ్రామంలో ముగ్గుల పోటీ ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందని, బహుమతులు ఇవ్వడం కూడా పండగ వాతావరణం తలపించిందని అన్నారు. ఇలాంటి కార్యక్రమం మొదటిసారిగా మా ఊర్లో నిర్వహించినందుకు కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ రీజినల్ మేనేజర్ CH.శ్రీకాంత్ ,సీనియర్ సేల్స్ ఆఫీసర్ R.నాగరాజు, డెవలప్మెంట్ ఆఫీసర్ B.రమేష్ లు పాల్గొన్నారు.



## ఘనంగా పలు గ్రామాల్లో భోగి వేడుకలు



*టేకులపల్లి, జనవరి 13ప్రజాజ్యోతి:* మండలంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బొమ్మనపల్లి గ్రామంలో, టేకులపల్లి బ్రహ్మంగారి వీధిలో సోమవారం తెల్లవారు జాము వరకు వాడవాడలా, వీధివీధిలో, ప్రతి ఇంటి ముంగిట భోగి మంటలు వేశారు. వయోభేదం లేకుండా, చలిని లెక్కచేయకుండా భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఉదయం ప్రతి ఇంటిలో భోగిస్నానాలు చేసి ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులను వేసి అందులో గొబ్బెమ్మలు పెట్టి, నవధాన్యాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. కాగా ప్రజలు అనపకాయ, గుమ్మడికాయ, చెరుకు గడ్డలు, పూలు నెత్తిన పెట్టుకుని తెల్లవారుజామునే భోగిస్నానం చేశారు.

## కిన్నెరసాని లో ఘనంగా ప్రారంభమైన కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్



*పాల్వంచ, జనవరి 13(ప్రజా జ్యోతి ):* కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ లో కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2ను సోమవారం పాల్వంచ సీఐ వరుస వినయ్ , పాల్వంచ రూరల్ ఎస్సై బి. సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆటలకు ప్రాధాన్యత నిస్తూ ఉండాలని అలాగే మద్యానికి , గంజాయి కి దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ ఉదయ్, ఆరిఫ్, విక్రాంత్, సురేష్, రామకృష్ణ, శ్యామ్, గ్రామ పెద్దలు కొంగర అప్పారావు, కాసిం, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## లక్కీ డిప్ విజేతకు మడత స్కూటీ అందజేత



*ఇల్లెందు, జనవరి 13ప్రజాజ్యోతి:* ఇల్లందు యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం శ్రీ వెంకటేశ్వర లక్కీ డీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మొదటి బహుమతి స్కూటీని గెలిచిన విజేతకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత దుర అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని. సంక్రాంతి లాంటి పండుగలకు ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని యువత గంజాయి, మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. యువతకు చక్కటి సందేశాన్ని ఇస్తూ యువత వ్యాయామ క్రీడల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. మనకు ఉన్నటువంటి ఫారెస్ట్ ప్లే గ్రౌండ్ ను తిరిగి మళ్లీ క్రీడా మైదానంగా మార్చుటకు తన వంతు కృషిచేసి ఆ గ్రౌండ్ అభివృద్ధికి పాటుపడతానని, పేద క్రీడాకారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా వచ్చే సంవత్సరం దసరా వేడుకల కొరకు ఫారెస్ట్ ప్లే గ్రౌండ్ తిరిగి సాధిస్తానని హామీ ఇచ్చారు. మున్ముందు నిరుద్యోగ యువత ఉపాధి కొరకు తన వంతు కృషిచేస్తానన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లెందు, జనవరి 1, ప్రజాజ్యోతి:**

ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆనందంతో కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతులు రావాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితంలో నిత్యం ఆనందోత్సవాలు నింపాలని కోరారు.

## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**ఇల్లెందు, జనవరి 13 ప్రజాజ్యోతి:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని 16వ వార్డులో సోమవారం ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి మాజీ మాజీ సభ్యుడు ఎస్. కె. జానీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 16 వార్డు సభ్యులు మాట్ల శ్రీను, రాచపల్లి శ్రీను, ఎల్. నరేందర్, వీధుల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## "ప్రి-వే-బిన్" లో పనిచేయుచున్న వారికి పదోన్నతులు కల్పించాలి రజాక్



**రుద్రంపూర్ సింగరేణి, జనవరి 13 ప్రజా జ్యోతి:**

సింగరేణి సంస్థలో గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం ఏరియా లో "ప్రి వే బిన్ ఆపరేటర్" గా పని చేయుచున్న వారికి కన్వేర్ ఆపరేటర్ గా డెసిగ్నేషన్ ఇవ్వడం జరిగింది. కానీ వారు పని చేయుచున్నది కంప్యూటర్ ను ఉపయోగించి ట్రక్ లోడింగ్, వ్యాగన్ లోడింగ్, వీరు చేయు పనికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. కావున వీరికి "ప్రి-వే-బిన్ ఆపరేటర్" పోస్ట్ కి వీ.టి.సి కి పంపించి శిక్షణ ఇప్పించగలరని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం డి. రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు ను కలిసి మెమోరాండం అందజేశారు. చాలా శ్రద్ధగా బాధ్యతగా చేయవలసిన పని విధానము కనుక వీరికి సి ఓ పి గా కాకుండా "ప్రి-వే-బిన్ ఆపరేటర్" గా పరిగణించి వీరికి ఇచ్చిన సి ఓ పి కి బదులుగా "ప్రి-వే-బిన్ ఆపరేటర్" గా మార్చగలరని జిఎంతో మాట్లాడారు. జి.ఎం సానుకూలంగా స్పందించి ఎస్ ఓ టు జి ఎం, వీటీసీ మేనేజర్ కు వారికి వి.టి.సి, ఇచ్చేటట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# అలనాటి సంబురాల.. సందడేది

- కనుమరుగవుతున్న సంక్రాంతి శోభ
- జాడలేని హరిదాసులు
- తగ్గిపోతున్న గంగిరెద్దులు



**ఇల్లందు, జనవరి 13 ప్రజాజ్యోతి:**

సంక్రాంతి పండుగ వస్తుందంటే సందడి కనిపించేది... ప్రస్తుతం చూద్దామన్న ఇలాంటి సంప్రదాయాలు ఎక్కడ కనిపించడం లేదు... నేటి ఆధునిక యుగంలో పాశ్చాత్య పోకడలకు అలవాటు పడిన ప్రజలు పాత తరం అచ్చ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. మొదట పండుగ శోభకి చాలా ప్రాధాన్యత ఉంది. గోదావరి ధనుర్మాస వ్రతం ఆచరించి శ్రీ రంగనాయక స్వామి అనుగ్రహం పొందినట్లుగా చెబుతూ భోగి జరుపుకుంటారు. భోగి రోజు తెల్లవారుజామున లేచి ఇంట్లో ఉన్న పాత సామాన్లు, కర్రలను వేసి మంట పెడతారు. భోగి మంటల అనంతరం తైలంగాబ్యన స్నానం చేసి కొత్త బట్టలు కట్టుకొని దేవుడిని పూజిస్తూ నైవేద్యం పెడతారు. సాయంత్రం పిల్లల మీద భోగిపండ్లు, శనిగలు, పూలు, అక్షింతలతో ఆశీర్వదిస్తారు. ఇలా చేయడం వలన నూతన సూర్యకాంతితో పిల్లల కు బుద్ధివికాసం, ఆరోగ్యం కలుగుతుందని పెద్దలు భావిస్తారు. రెండవ రోజు పండుగ సంక్రాంతి ఉత్తరాయాన పుణ్యకాలమైన సంక్రాంతి అంటే సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజు.. ఆనాటితో దక్షణాయానం ముగిసి ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. ఇది మహాపుణ్యకాలమని, ఈసమయంలో మరణించేవారు స్వర్గానికి వెళతారని భావిస్తూ పితృదేవతలకు తర్పణం చేయడం, దానం చేయడం సంప్రదాయంగా ఎంచుకుంటారు. అంతేకాక ఏళ్ళకాలం సుమంగలి గా ఉండాలని మహిళలు సుగంధ ద్రవ్యాలను దానం చేస్తారు. సంక్రాంతి రోజు చిన్నవారు పెద్దలకు దండం పెట్టి



ఆశీర్వాదం పొందడం వలన దీనిని మొక్కల పండుగ అని కూడా పిలుస్తారు. ఇక మూడవ రోజు జరుపుకునేది కర్షకులకు, రైతులకు ప్రీతిపాత్రమైన కనుమ. కనుమ సంక్రాంతి ఆనందాన్ని పశు పక్షాదులు కూడా పొందాలన్న ఉద్దేశ్యంతో కనుమ రోజున వాటికి పూజ చేస్తారు.



### హరిదాసూ.. నీ జాడెక్కడ ...

హరిలో రంగాహరి... శ్రీ ముద్రారమణ గోవిందా హరీ.... అంటూ భక్తిరస సాంప్రదాయాలతో రాగయుక్తంగా పాట పడుతూ గజ్జెలు కట్టిన కాళ్ళ తో లయబద్దంగా చిందులువేస్తూ సంక్రాంతి మాసంలో పల్లెవాకిట పలకరించే హరిదాసులంటే తెలుగునాట తెలియని వారుండరు. ఇది ఒకప్పటి మాట.. కానీ నేటితరానికి వీరి గురించిలో గడ మనకు హరిదాసులుండేవారని తెలుసా అంటూ వివరించాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది.. జోష్ తగ్గిపోతుందా ఒక్కప్పుడు సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ఇండ్లముందు తెల్లరేసరికి హరిదాసులు దర్శనమిచేవారు. కీర్తనలు ఆలపిస్తూ, జనాలకు ఆనందపరిచేవారు. చేతిలో తంబురా, భజన చెక్కలు, మెడలో దండ, కాళ్లకు గజ్జెలు, తలపై అక్షయపాత్ర పెట్టుకొని సినిమాలలో నారదునిలా కనిపించేవారు. హరిదాసులు తమ తాంబూరాను వాయిస్తూ, చేతిలోని చెక్కలతో భజన చేస్తూ ఇంటింటికి తిరిగేవారు.. వారు పాడి కీర్తనలకు నాట్యం చేసేవారు. ఇంటిల్లిపాది చుట్టాలతో కళకళలాడుతూ సంబురాలను జరుపుకునేవారు. చిన్నారులు గాలిపటాలను ఎగురవేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచేవారు. ప్రస్తుతం మాత్రం మారిన టెక్నాలజీ తో ఫోన్లను చేతిలో పట్టుకొని పెద్దవారి నుంచి చిన్నవారి వరకు వాటిల్లోనే నిమగ్నమైపోవడం విచారకరమనే చెప్పవచ్చు. ఇప్పటికైనా మానవ సంబంధాలకు విలువలను ఇస్తూ సాంప్రదాయ కళలను, కుల వృత్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

## పాత పాల్వంచ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా గోదారంగనాధుల కళ్యాణం

**పాల్వంచ, జనవారి13(ప్రజా జ్యోతి ):**

ధనుర్మాస పూజల్లో భాగంగా పాత పాల్వంచ లోని అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గోదారంగనాధుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు దేవాలయం పూజారి కందాల సింహాద్రి ఆనంద్ కుమారాచర్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, దేవాలయం బాధ్యులు కిలారి సుజాత, పుష్పాల వెంకటేశ్వర్లు, పుష్పాల కృష్ణ, లోగాని రాంబాబు, కళావతి, సీతక్క, సత్యవతి, గాంధీ, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ఐఎఫ్టీయు విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

### కొత్తగూడెం క్లబ్లో జరిగే విలీన సభను జయప్రదం చేయాలి ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ప్రసాద్




**టేకులపల్లి, జనవరి 13, ప్రజాజ్యోతి:**

కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐఎఫ్టియు విలిన సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం తుమ్మలచెలక గోడెన్ ఆవరణలో కార్మికులతో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్ ఆవిష్కరించారు. మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరుకారుస్తూ సంస్కరణవాదం,ఆర్థిక వాదం పోరాటాలకే పరిమితం చేసిందని అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే దేశం లోని ఐ ఎఫ్ టీ యు లు విలీనం అవుతున్నాయని బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామని వారన్నారు. దేశంలో ఫాసిజం ప్రమాదం పెరుగుతుంది ఆర్ఎస్ఎస్ మార్గ నిర్దేశంలో దళారి వర్గం కేంద్రమైన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మొత్తం 44 లేబర్ కోడ్ లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు గా చేసి కార్మిక హక్కులను కాల కాలరాస్తుందని అందులో భాగంగానే ఈరోజు యూనియన్ల రద్దుకై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వారు అన్నారు.ఒక గుర్తింపు సంఘమే యూనియన్ గా ఈ ప్రభుత్వాలు గుర్తించే విధంగా ట్టాలను తయారు చేస్తున్నారని వారన్నారు. మరొకవైపు ప్రశ్నించే సంఘాలను, హక్కులకై కలబడే నాయకులను నిర్బంధిస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక వర్గం బలోపేతం కావలసిన అవసరం ఉందని అందులో భాగంగానే ఈ దేశంలో విప్లవ కార్మిక సంఘాలు ఐక్యమవుతున్నాయి.ఈ సందర్భంగా కొత్తగూడెంలో 18 న జరిగే భారీ ర్యాలీ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీయు నాయకులు బోడ మంచ, శ్రీరాములు, మహేష్,బిచ్చు, రవి బనీసి,మోతిలాల్, బాల,కిషన్,ప్రసాద్, శీను తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షులుగా తేజావత్ శంభు నాయక్






**టేకులపల్లి, జనవరి 13,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండల భాజపా అధ్యక్షులుగా తేజావత్ శంభు నాయక్ ను ఎన్నికయ్యారు. టేకులపల్లి మండల ప్రెస్ క్లబ్ లో మాజీ మండల అధ్యక్షులు దారవత్ బాలాజీ నాయక్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.హాథిరామ్ నాయక్ హాజరై మాట్లాడుతు నూతన అధ్యక్షులు గా తేజావత్ శంభు నాయక్ ను ఎన్నిక చేసినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి కి మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి మనోహర్ బాబుకి ప్రస్తుతం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో మూడవ సారి అధికారంలో వచ్చిన తరువాత పెద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అని ముద్ర రుణాలు పీఎం ఇజి పి ఎన్ ఎల్ ఎం ఉద్యమి మిత్ర ఆవస్ యోజన జీవన్ జ్యోతి జీవిత భీమా లేబర్ కార్డ్స్ ఇస్మాన్ భారత్ అని తెలియజేశారు.రానున్న ఊపాధ్యాయ ఏం ఎల్ సి నల్గొండ వరంగల్ ఖమ్మంఅభర్డి పులి సర్వోత్తమ రెడ్డి కి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గొగ్గేల వెంకటేశ్వర్లు, ఓబీసీ మూర్చ జామల్, నరేష్ ,అప్పారావు, నవీన్, బాల,ఆనంద్ తదితరుల పాల్గొన్నారు.

# జ్ఞాన సాయిబాబా మందిరంలో ఘనంగా భోగిపండ్ల పండుగ

### బాబా పాదాలపై భోగిపండ్లు పోసి భక్తిశ్రద్ధలు చాటిన భక్తులు

**అశ్వారావుపేట,జనవరి 13, ప్రజాజ్యోతి:**



భోగిపండుగను పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం రోడ్ లోని శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో శ్రీ షిర్డీసాయి సేవాసమితి ఆధ్వర్యంలో భోగిపండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం బాబా పాదాలవద్ద భోగిపండ్లను పోసి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు.అనంతరం మందిరములో చిన్నారులకు బాబా ఎదురుగా కూర్చోపెట్టి సేవసమితి సభ్యులు భోగిపండ్లనుపోసిఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో షిర్డీసాయి సేవాసమితి అధ్యక్షుడు పంబి హరిబాబు ప్రధానకార్యదర్శి మంగదొడ్డి మురళీకృష్ణ,ఉపాధ్యక్షులు కేతా ధనరాజు,సభ్యులు పృధ్వీ,గౌరీ,రమాదేవి,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మంద జగన్నాథం కి నివాళులు అర్పించిన ఎంఆర్ పి యస్, ఎం యస్ పి



**భద్రాచలం టౌన్, జనవరి 13(ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణం లోని ఆదర్శనగర్ కాలనీ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ,మహాజన మహిళా సమైక్యల పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ మంద జగన్నాథం చిత్రపటానికి డప్పులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాదిగ సమాజం మేల్కొనని రోజుల్లో , రిజర్వేషన్లలో సరైన వాటా దక్కడం లేదనే చైతన్యం రాని రోజుల్లో ఉన్నత విద్యావంతుడిగా, వైద్యుడిగా, మేధావిగా, సామాజిక చలనశీలత కలిగిన వ్యక్తిగా మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి ఎస్సీ వర్గీకరణ జరగాలని మొదట పోరాటాన్ని ప్రారంభించిన నాయకుడు మంద జగన్నాథం అని అన్నారు.అనారోగ్యంతో సోమవారం ఉదయం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పట్ల డా. మంద జగన్నాథం గారు చూపిన చొరవను , ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి చేసిన సహకారాన్ని, చివరికి వరకు జాతి కోసం పరితపించిన తీరును గుర్తుచేశారు. మంద జగన్నాథం ఆశయ సాధన లో ప్రతి ఒక్కరు పయనించాలని, ఎస్సీ వర్గీకరణ సాధనే మంద జగన్నాథం కు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్పిఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియర్, జిల్లా సీనియర్ నాయకులు కొప్పల తిరుపతి మాదిగ, మహాజన మహిళా సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు మేకల లత, భద్రాచలం పట్టణ సీనియర్ నాయకులు కోమగిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, ఉంగుటూరు వీరరాఘవ మాదిగ, తుంగ వెంకన్న మాదిగ, ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్లకుమారి,జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి మాదిగ,కోట ప్రశాంతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గాలిపటాలు పంపిణీ




**మణుగూరు, జనవరి 13, ప్రజాజ్యోతి:**

యువతకు సంక్రాంతి సంధర్బంగా మణుగూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రాజుపేట మైదానం వద్ద గాలిపటాలను అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్ సోమవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా వాసవీ క్లబ్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. ఈ ఏడాది యువతకు చైనా మాంజ దారాల వినియోగం వల్ల కలుగుతున్న అనర్థాల పై అవగాహన కల్పించాలని గాలిపటాల పంపిణీ చేసి పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దారంతో పాటు బిస్కెట్ లు పంపిణీ చేసి గాలిపటం ఎగురవేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు మాంజా దారం వినియోగించడం వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది యువత పాల్గొనగా వాసవీ క్లబ్ ఐపీసీ బండారు నరసింహారావు, కోశాధికారి కంకటాల సాయి, ముజ్జు, స్థానిక యువత ఉన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

**టేకులపల్లి, జనవరి 13, ప్రజాజ్యోతి**



మండలంలోని కారేపల్లి తండా వద్ద బైక్ అదుపుతప్పి కింద పడి వల్ల యువకులు మృతి చెందాడు. బోడు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈసం రోహిత్ మొట్లగూడెం నుండి టేకులపల్లికి వెళ్తున్న క్రమంలో కారేపల్లి తండా గ్రామం పరిధిలో అతను వెళుతున్న బైకు అదుపు తప్పడం వల్ల క్రిందపడి మరణించడం జరిగిందని వారు తెలిపారు. మృతుడి తండ్రి ఈసం రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు.